నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ములుగు
# జయశంకర్ భూపాలపల్లి

శనివారం 25 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 25, 2023

MULUGU
JAYASHANKAR BHUPALPALLY

పేజీలు : 12
PAGES


### కేసీఆర్ రాకతో మురిసిన ములుగు.. భూపాలపల్లి

- రెండు సభలకు చీమలదండులా కదిలొచ్చిన లక్షలాది మంది
- అభిమాన నేత కేసీఆర్ కోసం వర్షాన్ని లెక్కచేయని వైనం
- జై తెలంగాణ, జై కేసీఆర్ నినాదాలతో మార్మోగిన ప్రాంగణాలు
- ఉర్రూతలూగించిన మిట్టపల్లి, మధుప్రియ, కళాకారుల ఆటాపాటలు
- ముఖ్యమంత్రి హామీలతో వెల్లివిరిసిన ఆనందం
- ప్రజా ఆశీర్వాద సభలు సూపర్ సక్సెస్

- మధ్య పేజీలో

## జోరు వానలోనూ జన హోరు..



ములుగులో వర్షాన్ని లెక్కచేయకుండా గొడుగులు పట్టుకొని సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ఓపిగ్గా వింటున్న ప్రజలు





ములుగు ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన అశేష జనవాహిని

# అన్ని ప్రాంతాలు నాకు సమానమే..



ములుగు సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన అభివాదం చేస్తున్న అభ్యర్థి బడే నాగజ్యోతి

**బీఆర్ఎస్‌ను ఆశీర్వదిస్తే అభివృద్ధి బాధ్యత నాదే..**

- అధికార పార్టీ ఎమ్మెల్యే ఉంటే అంతా మంచే జరుగుతది
- నాగజ్యోతి ఎమ్మెల్యే అయితే ములుగు జ్యోతిలా వెలుగుతుంది
- గండ్రను గెలిపిస్తే మరింత ప్రగతి
- అన్నట్లుగానే ములుగును జిల్లా చేసినం
- గిరిజనులకు పోడు పట్టాలు, రైతుబంధు ఇచ్చాం
- ఎన్నికల తర్వాత గిరిజనేతరులకు పట్టాలిస్తాం
- అభివృద్ధి కోసం ఎమ్మెల్యేగా సీతక్క నన్ను ఏనాడూ కలువలేదు
- భూపాలపల్లికి ఇంజినీరింగ్ కాలేజీ ఇస్తా
- కొత్త మండలాలను బాగుచేస్తం.. సింగరేణిని ముంచింది కాంగ్రెస్సే
- ములుగు, భూపాలపల్లి ప్రజా ఆశీర్వాద సభల్లో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్

- మధ్య పేజీలో

'కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో అన్ని ప్రాంతాలూ నాకు సమానమే.. ఇచ్చిన మాట ప్రకారం ములుగును జిల్లా చేసినం.. ఇక్కడ అడగకుండానే ఎన్నో పనులు చేసినం.. గిరిజనులకు పోడు పట్టాలు, రైతుబంధు ఇస్తున్నాం.. ఎన్నికల తర్వాత గిరిజనేతరులకు పట్టాలిస్తం. మళ్లీ అధికారంలోకి రాగానే భూపాలపల్లిని మరింత అభివృద్ధి చేసుకుందాం' అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు బడే నాగజ్యోతి, గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ములుగు, భూపాలపల్లిలో శుక్రవారం నిర్వహించిన నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలకు లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలనుద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. నాగజ్యోతిని గెలిపిస్తే ములుగు ఓ జ్యోతిలా వెలిగిపోతుందని, ఆమె తండ్రి నాడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల కోసం ప్రాణాలిచ్చాడని గుర్తుచేశారు. గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపిస్తే భూపాలపల్లి మరింత ప్రగతి సాధిస్తుందని, బీఆర్ఎస్‌ను ఆశీర్వదిస్తే రెండు నియోజకవర్గాల అభివృద్ధి బాధ్యత తనదేనని చెప్పారు.

- ములుగు/జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 24 (నమస్తేతెలంగాణ)



భూపాలపల్లి ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన ప్రజలు



భూపాలపల్లిలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి